

# వజ్రాయుధం

సోమసుందర్ ఆవంత్స

# వజ్రాయుధం

## స్వర్ణోత్సవ స్మృత్యంకం

(మహాకవి గురజాడ 150 వ జన్మదిన నీరాజనం)

సోమసుందర్ ఆవంత్స

కళాకేళి నికేతన్
పిఠాపురం

గత ముద్రణలు:
1949, 1956, 1979, 1986, 2005
ఈ ముద్రణ: నవంబరు, 2012

**© డా॥ సోమసుందర్ ఆవంత్స**

వెల: రూ. 30

ప్రతులకు:
డా॥ ఆవంత్స సోమసుందర్
కళాకేళి నికేతన్
పిఠాపురం - 533 450
08869-252208, 9347848905
www.somasundarthepoet.com
www.kinige.com

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్
4-1-435, విజ్ఞాన భవన్, బ్యాంక్‌స్ట్రీట్,
హైదరాబాదు - 500 001
E-mail: visalaandhra@yahoo.com

విశాలాంధ్ర బుక్ హౌస్
(అబిడ్స్, సుల్తాన్ బజార్) హైదరాబాద్,
విజయవాడ, అనంతపురం, విశాఖపట్నం,
హన్మకొండ, గుంటూరు, తిరుపతి, కాకినాడ.

ముద్రణ: అభిసారిక ప్రెస్, సామర్లకోట

# తొలి కూర్పుకు ప్రకాశిక

"ఒక వ్యక్తియొక్క సాంఘిక జీవితమే అతని చైతన్యాన్ని నిర్ణయిస్తుంది" అని చెప్పాడు కారల్‌మార్క్స్. ఈ కవి పాడటానికి గొంతు సవరించుకుంటూన్న రోజుల్లోని చరిత్ర భూస్వామ్యవ్యవస్థ నశిస్తూ, బూర్జువావ్యవస్థ పరిపాలనాధికారాన్ని ఆశిస్తూన్న కాలమని చెబుతుంది. ఆనాటి కవిత్వం విరగబడి సనాతన చైతన్యం మీద తిరగబడి కొత్త కొత్త దారుల్ని త్రొక్కి త్రొక్కి విసిగి వేసారి చివరికి వెగటుగా, వికారంగా, విషాదంగా, ఆత్మఖండన వ్యాపారంగా తయారైంది. బూర్జువా వర్గపు ఉనికిని అనుకూల వాతావరణాన్ని వ్యక్తిగత అహం కలిగిస్తుంది కనుక – ఆ రోజుల్లో కవితకదే నినాదమైంది. కవిత్వం పరస్పర నగ్న వాస్తవికతను కళ్ళు విప్పి చూడలేక నిరంజన కళ కోసం ఆకాశపు దారులు పట్టి "దిగి రాను దిగి రాను దివినుండి భువికి" అంది.

దానితో ద్రష్ట అయిన కవిభ్రష్టుడయ్యాడు. అతని అనుభూతి కూడా నశించింది. దానితో అసంఖ్యాకమైన ప్రజానీకం కవిత్వాన్ని చదవడం మానివేసింది. కవిత్వం తన కవసరమనే సంగతినే విస్మరించింది. కనీసం దానినర్థం చేసుకోటానికి కూడా అది ప్రయత్నించలేదు. ఎందుచేతనంటే కవిత్వం జీవితానికి అంత దూరమై పోయింది కనుక. ఈ సత్యాన్ని కవి గ్రహించాడు.

అందుకనే ఈ కవి–

"తన చరిత్ర తనే పఠించి ఫక్కున నవ్వింది ధరణి. తన గాథను తనె స్మరించి భోరున ఏడ్చింది ధరణి" అన్నాడు. అంతటితోటే అతను చెప్పదలచుకున్నది పూర్తి కాలేదు. యథార్థ జీవితాన్ని సంగ్రహించి "బూర్జువావర్గం" తమ దోపిడి, తమ

పాలన, తమ వర్గ స్వలాభాలు సుస్థిరముగా నిలపాలని సర్వ జనానీకంపై ఏలుబడిని సాగించ చూస్తున్నదనే పరమ సత్యాన్ని అర్థం చేసుకున్నాడు.

అంతేకాదు. “రెండు ప్రపంచాల మధ్య, రెండు స్వభావాల మధ్య, రెండు వర్గాల మధ్య సాగుతున్న సంఘర్షణ” ని గుర్తు పట్టి తన పాత్రని పృచ్ఛించుకున్నాడు. “యుగధర్మం: చైతన్యం – జనహృదయం: పోరాటం” అని తన అంతర్వాణి వినిపించింది. “ఉన్న దొక్క జీవితమే, మానవునిగ వీరునిగా బ్రతుకుము. నరుడా! చరిత్ర నీ కోసం ప్రసవ బాధ పడుతున్నది. భవిష్యత్తు నీ కోసం పడిగాపులు పడుతున్నది. నీ త్యాగం వృధాకాదు’’ అని సంబోధించుకున్నాడు.

దానితో “దినమంతా రక్తం ధారవోసి పరిశ్రమించే దీనుల ఒక్కటిగా సమీకరించుట కోసం, నిర్దయగా పరాన్నభుక్కుల హతమార్చుట కోసం....” ఉద్యమించాడు. “వర్గరహిత స్వర్గమ్మును స్థాపించుట తన లోపలి కోరిక; తన “తీరని తపస్సు”. కనుకనే ఆవేశంతో ఎలుగెత్తి పిలుస్తున్నాడు. “కదలండి కదలండి – కదలి పోరాడండి! తెలుగువీరుడు మరణ మెరుగడని చాటండి. పిరికివాడికి వేయి చావులని తెలుపండి. పోరండి పోరండి – పోరండి బ్రతుకుకై – పోరండి పుడమికై, పోరండి స్వేచ్ఛకై, – తుది తెలుగు మానవుడు బ్రతుకు వీడిందాక!” ముందుకురక మంటున్నాడు. తనకు ఆశ, నిరాశ లేదు. కనుకనే “ఒక వీరుడు మరణిస్తే వేలకొలది ప్రభవింతురు... ఒక నెత్తురు బొట్టులోనె ప్రళయాగ్నులు ప్రజ్వరిల్లు....” నంటాడు. అంతేకాదు. “ఈ యాగం ఫలిస్తుంది. రాక్షస సంహారోత్సవ మహాక్రతువు ఫలిస్తుంది. తెలుగు గడ్డ సుఖిస్తుంది. నవజీవనం సుమిస్తుంది’’ అంటాడు కవి. అవును తప్పదు!

"రారాజు గాథలకు ఇదె స్వస్థి వాక్యం
శత్రువుల చరితకిది అంతిమ స్కంధం
కాలవాహినికిదే నూత్న ఘట్టం.."

"కమ్యూనిస్టు కవిత్వం సంపూర్ణమైనది. మానవుడు తన అవసరాన్ని ఎంత చైతన్యంతో గుర్తిస్తాడో, అంత చైతన్యంతోటే బాహ్య వాస్తవికతను గుర్తిస్తాడు కనుక" అంటాడు క్రిస్టోఫర్ కాడ్వెల్.

ఫిబ్రవరి, 1949. **రాంషా**
సామల్‌కోట (ప్రథమ ముద్రణ ప్రకాశకుడు)

## ఇందులో.....

**1. సమధర్మం**

| | |
|---|---|
| సమధర్మం | 35 |
| ధ్రువతార | 39 |
| ఖరార్‌నామా | 41 |
| మౌనఘోష | 45 |
| లోపలి కోరిక | 48 |
| భగత్సింగు | 50 |
| ఫ్యాక్టరీ | 52 |
| బాడుగ గోడీలు | 61 |
| ఆకలి నాలుకలన్నీ | 68 |
| **2. బానిసల దండయాత్ర....** | 73 |
| **3. మలయా ప్రభంజనం....** | 106 |

# 1. సమధర్మం

## సమధర్మం

తన చరిత్ర తనె పఠించి
ఫక్కున నవ్వింది ధరణి;
తన గాథను తనె స్మరించి
భోరున ఏడ్చింది ధరణి.

వృద్ధజగతి సమాధిపై సమధర్మం ప్రభవించును;
నిద్దుర చీకటి వెలుపల వేకువ మెళుకువ పుట్టును.

ధరణీచక్రం గిర గిర
పరిభ్రమిస్తోం దదిగో
నిమ్నోన్నతముల జగతికి
ఉద్వాసన చదువుతోంది

'పరాధీన పురాలోక వక్రగతీ కృతకత్వం;
నిరాశనలమ్మె దీనుల వ్రేల్చిన కుటిలత్వం!'

దరిద్ర ధరణీ గీతికి
ఆకాశం ద్రవించింది;
దరిద్ర ధరణీశోకం

దిక్కులలో ధ్వనించింది.
నిద్దుర కనురెప్పలలో నిలచిన నీడలె పడగలా?
హద్దుల అవకాశాలే బలిపశువుకు పాశాలా??

ప్రజల పుత్రకామేష్టికి
భూదేవత ప్రసవించెను;
పురిటిబిడ్డ, క్రాంతిశక్తి,
భువిక్షీరం గ్రోలుతోంది.

నిన్నా నేడుల కృషియే రేపై జన్మించుతుంది;
ఒహోహో; మానవుడా సంధించుము, ధనుష్కోటి!

నిరంకుశుల అక్రమణకు
శరణాగతుడే నరుడా?
నరకాసుర చెరసాలల
పుడమితల్లి పసిగందులె బందీలా?

ధరణి తనూజులు నేటికి – దనుజులకే బానిసలట!
తరుణ జీవన జ్యోతులు నిశాచరుల బాటలకే దీపాలట!

కృపాణముల ధగద్ధగలు
దిక్కులలో ప్రతిబింబించెను;
ప్రతీకార రణదుందుభి
దిక్కులలో ప్రతిధ్వనించెను

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=2322**

* * *